# పాఠక మహాశయులకు మనవి

కృత్యాద్యవ్యవస్థని గురించి సాహిత్యకారులెరుగుదురు. ఒక రచనని మొదలు పెట్టే ముందటి పురిటినొప్పుల స్థితి అది. ఒక రచన చేయటమన్నది ఎంత కష్టమో దాన్ని ముద్రింపజేయటమూ అంతే కష్టంగా పరిణమించిన కనాకష్టకాలమిది. అంతేనా... అచ్చుకు నోచిన పుస్తకాన్ని పదుగురికీ చేర్చటమూ, వెచ్చించిన ఆ మొత్త మేదో తిరిగి కాస్తోకూస్తోనన్నా చేతికి చేరటమూ గగనమైపోయిన రోజులివి. రాత దగ్గర్నుంచీ చేరవేత వరకూ అంతా కృత్యాద్యవస్థతో పోలిన అవస్థే.

ముద్రణ ఒక పెనుభారం. పంపిణీ మరీ ఘోరం. పుస్తకం ప్రతులని తీసుకుపోయి డిస్ట్రిబ్యూటరు పేరయ్యల చేతుల్లో పెట్టటం వరకే  రచయితల వంతు. ఆ తర్వాత ఘటాకాశం మహాదాకాశంలో కలిసిపోతుంది. వెరసి, రచయిత పుస్తకం వేసుకోవటం నిష్కామక(ఖ)ర్మే అవుతోంది. ఎన్నాళ్లు కాళ్లకి బలపాలు కట్టుకు తిరిగినా పంపిణీదారుల నుంచి పైసా రాలదు. పుస్తకాలు అమ్ముడయినా సరే, రచయితలకి 'చివరకు మిగిలేది' నానా యాతనే. తెలుగు దేశాన పుస్తక ప్రపంచం ఇవాళ దుకాన్ దారుల హస్తగతమయింది. అసలే అంతంత మాత్రం మార్కెటు. ఒక రచయిత పుస్తకం గనక వేసుకుంటే, సగం ప్రతులు కాంప్లిమెంటరీల కిందే యిచ్చుకోవలసి వస్తోంది. తతిమ్మా సగం వస్తేగిస్తే విక్రయదారుల దయాధర్మం! కమీషన్ పోనూ తతిమ్మాది సరిగ్గా ఇచ్చినా సరిపెట్టుకోవచ్చు. ఆ కనీసపు భాగ్యానికి కూడా తెలుగు రచయితలు నోచుకోలేదు. ఇదంతా తోక, కుక్కని ఊపటం లాంటిది!

ఒక భాషాజనుల సారస్వతం గనక దెబ్బతింటే, ఆ జాతి అనేక శతాబ్దులు వెనకబడి పోతుంది. తెలుగునాట, ఏ దేశ సారస్వతానికీ తీసిపోని రీతిలో రచనలు చేసే వారున్నారు. అంతర్జాతీయ స్థాయిలో కృతులను వెలయించగల ఉచ్ఛకోటికి చెందిన ప్రతిభామూర్తులూ ప్రజ్ఞావంతులూ ఉన్నారు. అయితే లేనిదల్లా వారి పుస్తకాలు పదుగురికీ చేరే వెసులుబాటే. ఇవాళ తెలుగు రచయిత కోరుకుంటున్నది - గజారోహణాలు కాదు, గండపెండేరాలూ కాదు. కనాకాభిషేకాలంతకన్నా కాదు. అతడు అల్పసంతోషి. అతడి కోర్కెల్లా-తన పుస్తకం పదుగురు చదువరులకి చేరితే చాలన్నదే.

సరిగ్గా  A V K F బుక్‌లింక్ ఆ శూన్యాన్ని నింపి తెలుగు అక్షరాల్ని సముద్రాలు సైతం దాటించి దూరసీమలకు చేర్చే బాధ్యతను స్వీకరిస్తోంది. తెలుగులో పుస్తకం ఏదైనా వెలువడిందే తడవుగా ప్రపంచం మొత్తానికీ తెలిసేలా చక్కటి పరిచయ వాక్యాలతో దాన్ని వెబ్‌సైట్ గవాక్షంలో వుంచుతుంది. ప్రపంచంలో ఎక్కడి నుంచి ఆర్డరు వచ్చినా, ఆ పుస్తకాన్ని A V K F బుక్‌లింగ్  ఎయిర్ మెయిల్ ద్వారా రెండు వారాల్లోగా సూచిత చిరునామాకు దాన్ని చేర్చుతుంది. అంతేకాదు, పుస్తకం హక్కుదారులకు నూటికి నూరు శాతం ధర చెల్లిస్తుంది. ఉదాహరణకు, ఒక పుస్తకం ధర రూ. 100/- అనుకుంటే  A V K F బుక్‌లింక్ పుస్తక హక్కుదారులకు 100 రూపాయలూ అందజేస్తుంది.

రచయిత కానీ ప్రచురణ కర్త కానీ ఐదేసి ప్రతులను A V K F బుక్‌లింక్ వద్ద ఉంచినప్పుడు ఈ పథకాన్ని వర్తింపజేయటం జరుగుతుంది. పుస్తక విక్రయ ప్రపంచంలో కమిషన్లన్నవి రివాజు. కానీ, A V K F దారి వేరు, A V K F బుక్‌లింక్ ద్వారా పుస్తకం కొనటమంటే తెలుగు రచయితలకి తోడ్పాటునందించటమే. A V K F పూర్తిగా లాభార్జన, ధనార్జన దృష్టిలేని ఒక సాహితీ సాంస్కృతిక సంస్థ.

## పాఠకుడికి ఏమిటి లాభం?

రచయితలకీ ప్రచురణ కర్తలకీ తోడ్పాటు సంగతి సరే! మరి A V K F ద్వారా పుస్తకాలు కొంటే పాఠకులకి ఏమిటట లాభం? మొదటే చెప్పినట్టు A V K F లాభాలు నష్టాల భాష మాట్లాడే సంస్థకాదు. అయితే A V K F బుక్ లింక్‌లో కనిపించే పుస్తకాలు ఎంత చౌకయినవో తెలుసుకోవాలంటే తతిమ్మా వెబ్ బుక్ సైట్‌లలోకి తొంగి చూడవలసిందే. అట్లా పోల్చి చూస్తేనే A V K F బుక్ లింక్ ఎంత కనీసపు ధరికి పుస్తకాలను అందిస్తోందో తెలుస్తుంది. దీనికి ఒకటి రెండు మినహాయింపులుంటే వుండవచ్చు. పుస్తకాన్ని ఎయిర్ -మెయిల్ ద్వారా తెప్పించుకోవాలో లేక సీ-మెయిల్ ద్వారా రప్పించుకోవాలో కొనుగోలు చేసే పాఠకులే ఎంచుకోవచ్చు. ఎయిర్-మెయిల్ ద్వారా ఎక్కడికైనా రెండు వారాల్లోపే పుస్తకం చేరుతుంది. మిగతా సైట్లతో పోల్చుకునేముందు ఈ అంశాన్ని కూడా గమనించవలసి వుంటుంది. మరొక సంగతి, ఎక్కువ పుస్తకాలను ఆర్డరు చేసినప్పుడు చెల్లించవలసిన మొత్తం క్రమంగా తగ్గుతుంది. రచయితలకు ప్రోత్సాహకరంగా తగిన మొత్తాలను చెల్లించటం, అదే సమయంలో పాఠకులకి తక్కువ ధరకు పుస్తకాలు అందించటం-అన్నది A V K F సాధించదలచిన సమతౌల్యం. పుస్తక విక్రయాల్లో A V K F తనకు లభించే హ్యాండ్లింగ్ చార్జీల నుంచీ ఈ వ్యయ నిర్వహణ జరుపుతుంది.

అటు రచయితలకూ, ముద్రాపకులకూ తోడ్పాటుగా వుంటూనే పాఠకులకు వీలైనంత తక్కువ ధరకే పుస్తకాలను అందించాలన్నది మా సంకల్పం. తెలుగు సారస్వతాన్ని పుడమి అంచులదాకా పరివ్యాప్తం చేయాలన్నది మా పూనిక. దీని సాఫల్యానికి సారస్వత హితైషులైన మీ సహయోగమే ప్రాణవాయువు.

ధన్యవాదాలతో ....

**AVKF BOOK-LINK TEAM**

Back to AVKF Book Link Home Page